




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 9 ఏప్రిల్ 2025 పేజీలు 8


# రోగుల రక్తాన్ని తాగుతున్నారు..!



- డయాగ్నొస్టిక్ సెంటర్లలో ఇష్టానుసారంగా వసూళ్లు
- రోగులను పంపు.. పర్సంటేజ్‌లు పట్టు..
- వైద్యులు, ల్యాబ్ నిర్వాహకుల మధ్య ఒప్పందాలు
- రోగులను తమ ఆసుపత్రికి పంపితే పర్సంటేజీలు ఇస్తున్న ప్రైవేటు వైద్యులు
- ప్రజలను నిట్ట నిలువుగా దోచుకుంటున్న ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం
- కనిపించని డిఎం హెచ్వో వెంకటరమణ తనిఖీలు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 08)ః మారుతున్న కాలాన్ని ఆహారం అలవాట్లను బట్టి ప్రతి ఒక్కరు అంతుచిక్కని రోగాల భారిన పడుతున్నారు. చిన్న జలుబు చేసినా.. దగ్గు వచ్చి నా.. జ్వరం చేసినా ఆసుపత్రులకు పరుగులు పెడుతున్నాం.

మిగతా 3లో

## మత విద్వేషాలు రెచ్చగొట్టి

# చిచ్చు పెడుతున్నారు

- తెలంగాణ కేంద్ర మంత్రులు రాష్ట్రానికి చేసింది శూన్యం
- గ్యాస్ పెట్రోల్ ధరల పెంపుపై కాంగ్రెస్ ఫైర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08): ప్రశాంత వాతావరణంలో జీవనం సాగిస్తున్న ప్రజల మధ్య స్వార్ధ రాజకీయాల కోసం మత విద్వేషాలను రెచ్చగొట్టి చిచ్చుపెడుతూ భారతీయ జనతా పార్టీ పబ్బం గడుపు కుంటుందని కాంగ్రెస్ నాయకులు మండి పడ్డారు.

మిగతా 2లో


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస నాయకులు

# ఫిట్నెస్ లేని లైన్మెన్లు

- విద్యుత్ స్తంభాలు ఎక్కలేక అసిస్టెంట్లను ఏర్పాటు చేసుకుంటున్న లైన్మెన్లు
- ప్రమాదవశాత్తు మరణిస్తే పట్టించుకోని అధికారులు
- అవగాహన లేక షాక్‌తో మరణిస్తున్న నిరుద్యోగ యువత
- మృతుని బంధువులతో భేరసారాలతో మమ అనిపిస్తున్న అధికారులు
- ఇలాంటి కేసులు వెలుగులోకి వస్తున్నా పట్టించుకోని యాజమాన్యం

7లో


విద్యుత్ స్తంభం ఎక్కుతున్న లైన్మెన్ అసిస్టెంట్ (ఫైల్ ఫోటో)


విద్యుత్ ప్రమాదానికి గురైన యువకుడు కుడిచేతు (ఫైల్ ఫోటో)

విద్యుత్ విభాగంలో పనిచేసే వారు ప్రతిక్షణం ప్రమాదపు అంచులపై ప్రయాణం చేస్తుంటారు. అందుకే విద్యుత్ ఉద్యోగుల వేతనాలు ఏ ప్రభుత్వ ఉద్యోగికి లేనంతంగా చెల్లిస్తున్నారు. ఒక్కొక్క సీనియర్ లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్ల వేతనాలే నెలకు రూ. లక్ష నుంచి రూ. రెండు లక్షలకు పైగా ఉండడం గమనార్హం. అంత పెద్దఎత్తున వేతనాలు తీసుకుంటున్న సదరు ఉద్యోగులు ఏ క్షణంలో ఎలాంటి పనినైనా చేయడానికి సిద్దంగా ఉండాలి. అవసరమైతే అర్థరాత్రి విద్యుత్ స్తంభంపై ఎక్కి విద్యుత్ మరమ్మతు పనులు చేసి వినియోగదారులకు విద్యుత్ సరఫరాను పునరుద్దరించాల్సిన అవసరం ఉంది. కానీ ప్రస్తుతం విద్యుత్ విభాగంలో పనిచేస్తున్న లైన్ ఇన్స్పెక్టర్లలో **80**శాతం మంది, లైన్ మెన్లలో **50**శాతం మంది విధులు నిర్వహించలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఫిట్నెస్ లేక విద్యుత్ స్తంభం ఎక్కలేని, దిగలేని పరిస్థితుల్లో వారికి మరో ప్రైవేట్ అసిస్టెంట్లను ఏర్పాటు చేసుకుంటున్న తీరు చర్చనీయాంశంగా మారుతుంది. అనుభవం లేని నిరుద్యోగ యువత ఆశతో వచ్చి కొన్ని సందర్భాలలో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. కానీ వారికి ఇటు సంస్థ నుంచి కానీ, అటు వారిని ఏర్పాటు చేసుకున్న లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్ల నుంచి ఎలాంటి సహకారం లేక వారి కుటుంబాలు రోడ్డున పడుతున్న తీరు బాధాకరం. **మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 8) :**

# అక్రమ కట్టాడాలు కూల్చివేత..



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 8)ః మణికొండ మున్సిపల్‌లోని ప్యారడేజ్ కాలనీ, పాషా కాలనీ, డాలర్ హిల్స్‌లో అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారని మున్సిపల్ కమిషనర్ ఆదేశం మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్, హెచ్ ఎం డి ఎ ఆద్వర్యంలో భారీగా కూల్చివేతలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా కట్టడాలు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. వాటి వెనుక ఎంతటి వారు ఉన్నా కూడా ఉపేక్షించేది లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదకర స్థితిలో చీర్యాల బస్టాండ్

- అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రయాణికులు


కూలేందుకు సిద్దంగా ఉన్న బస్ షెల్టర్.

కీసర,మేజర్ న్యూస్(ఏఫ్రిల్ 08):కీసర మండలంలోని చీర్యాల స్వామి విఎకానంద చౌరస్తాలో ఉన్న బస్సు స్టాండ్ ప్రమాదకర స్థితిలో ఉంది. గాలి దుమారాలు వచ్చేటప్పుడు ఎప్పుడైనా కూలిపోయే పరిస్థితి అక్కడ కనిపిస్తోంది.

మిగతా 3లో

## జల్ పల్లిలో నీటి సమస్య రాకుండా

# చర్యలు తీసుకోవాలి

## జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08):జల్ పల్లి మున్సిపాలిటీలో మంచినీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి మహేశ్వరం, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

మిగతా 2లో



# తుర్కయంజాల్ రహదారిలో అక్రమ బోరు తవ్వకాలపై అధికారుల చర్యలు శూన్యం

▶▶ చర్యలు తీసుకోవాలని కాలనీవాసుల వేడుకోలు. ▶▶ తుర్కయంజాల్‌లో భారీగా అక్రమంగా బోరు బావి తవ్వకాలు

▶▶ ఫిర్యాదులు అందడంతో హడావిడి చేసి చర్యలు తీసుకోకుండా చేతులు ఎత్తేస్తున్న అధికారులు. ▶▶ అక్రమ బోరు తవ్వకాల్లో చర్యలు శూన్యం, రాత్రికి రాత్రే తవ్వకాలు పూర్తవడంలో అధికారుల వత్తాసు ?






తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఏప్రిల్ 08 ) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు న్యూ కమ్మగూడ సెయింట్ ఫాల్స్ స్కూల్ సమీపంలో అక్రమంగా ఓ అపార్ట్మెంట్ యాజమాన్యం స్థానికంగా ప్రజలు రాకపోకలు సాగించే రహదారిలో సోమవారం సాయంత్రం అక్రమంగా బోర్ బావి తవ్వకాలను ప్రారంభించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు విషయం తెలుసుకున్న మున్సిపల్, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకుని బోరు బావి తవ్వకాలను నిలిపివేశారు.అనంతరం చర్యల్లో భాగంగా బోరు బండ్లను సీజ్ చేయడానికి వచ్చిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా వెనుతిరిగిపోవడంలో ఆంతర్యం ఏమిటని, పనులను ఆపినట్లే ఆపి లోలోపల చేతివాటలు జరపడంతోనే అక్రమార్కులకు అధికారులు వత్తాసు పలుకతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు సంఘటన స్థలానికి వచ్చి హడావిడి చేయడమే తప్ప... కొందరు వ్యక్తుల ఒత్తిడులకు తలొగ్గి వెనుతిరుగుతున్నారు.చిన్న చితక వాటిపై చర్యలు తీసుకునే అధికారులు.. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రజా ప్రయోజనార్థం కోసం ఉన్న రహదారిలో వేసిన బోర్ తవ్వకాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.కొందరు వ్యక్తులు భారీ అపార్ట్మెంట్లు నిర్మించి లక్షలు సొమ్ము చేసుకుంటూ అక్రమ బోరు తవ్వకాలను ఎన్నో చేపడుతున్నారు. ఇలాంటి అక్రమాలు అటు రెవెన్యూ ఇటు మున్సిపల్ అధికారుల కళ్ళకు కనపడిన కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు.ప్రజలు రాకపోకలు సాగించే దారిలో బోర్ బావిని ఎలా వేస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.అక్రమాలపై రెవెన్యూ,



మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు అందిన వాటిపై ఎలాంటి తీసుకోకపోవడంతో నే అక్రమార్కులు రెచ్చిపోతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బోర్ బావి తవ్వకదారులపై చర్యలు తీసుకొని బోరు పైపులను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

కాలనీ వాసులు పిర్యాదు చేస్తేనే చర్యలు తీసుకుంటాం :మున్సిపల్ కమీషనర్. స్థానికంగా ఉండే కాలనీ ప్రజలు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి రాతపూర్వకంగా ఫిర్యాదులు చేస్తేనే ఇలాంటి అక్రమాలపై చర్యలు తీసుకుంటాం

## రాబోయే రోజులు బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08) : బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కిషన్ రెడ్డి అధ్వర్యములో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. చలో వరంగల్ 27 ఏప్రిల్ 2025 న జరుగనున్న రాజతోత్సవ సభ కార్యక్రమానికి జన సమీకరణ కోసం సుమరు లక్ష్య మందితో సమావేశానికి తరాలి రావాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. అలానే రాబోయే రోజులు బి.ఆర్.ఎస్ పార్టీవే అని మళ్లీ బి.ఆర్.ఎస్ ప్రభుత్వమే వొస్తోంది అని కొనియాడారు. కావున ప్రతి ఇంటికెల్లి ప్రతి కార్యకర్తను తట్టి మీటింగ్ లో పాల్గోనే విధంగ చూడాలని దిశ నిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా అద్యక్షులు కిషన్ రెడ్డి, మాజీ మంత్రి వర్యులు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, ఎల్బీ నగర్ శాసన సభ్యులు సుధీర్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి, అనంత రెడ్డి, మండల ఎంపిపి శ్రీమతి జయమ్మ శ్రీనివాస్, మండల పార్టీ అద్యక్షులు మంచర్ల మోహన్ రావు, డీసీసీబీ డైరెక్టర్ సతీష్, ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా, సత్యనారాయణ గౌడ్, రాజశేఖర్ గౌడ్, వెంకట్ రెడ్డి, హన్మంత్ ముదిరాజ్, రాజు, జిల్లాలోని 8 నియోజక వర్గాలనుండి వొచ్చిన మండల పార్టీ అద్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్యాక్స్ చైర్మన్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతులమీదుగా సహాయనిధి చెక్కుల పంపిణీ



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08) : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు 3,92,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. మాజీ ఏఎంసీ ఛైర్మెన్ దూడల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మెన్ సుష్మా మహేందర్ రెడ్డి ,మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ కౌన్సిలర్స్ కుమార్, ప్రవీణ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మరియు చందు, జ్ఞానేశ్వర్ , రాజేష్ గౌడ్ , రాజు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి : ఎమ్మెల్సీ నెళికంటి సత్యం పిలుపు



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08) : తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభలను శంషాబాద్లో నిర్వహిస్తున్నామని ఆ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ ఎమ్మెల్సీ నెలికంటి సత్యం పిలుపునిచ్చారు. మంగళవారం ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర నాయకత్వంతో కలిసి మహాసభల వాల్ పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ రంగంలో లక్షలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని వారందరి సమస్యల మీద చట్టసభలలో వారి సమస్యల పరిష్కారం కోసం నా వంతు ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు. నిర్మాణరంగంలో నూటికి 70 శాతం మంది వలస కార్మికులు పనిచేస్తున్నారని వారందరికీ ఇలాంటి భద్రత లేకుండా నిర్మాణ సంస్థలు పని చేయించుకుంటున్నారని వారితో ఎక్కువ పని గంటలు పని చేస్తూ వారి శ్రమను దోచుకోవడం బాధాకరమని ఆయన అన్నారు ఏఐటియుసి సంఘం వారి సమస్యల మీద పోరాటాలు నిర్వహించాలని ఆయన సూచించారు పోస్టరు విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు మాట్లాడుతూ తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభలు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో నిర్వహించడం చాలా సంతోషమని ఆ మహాసభలలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన అన్నారు భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్స్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వాలు చూడాలని ఆయన డిమాండ్ చేశారు

పోస్టరు విడుదల కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి చంద్రయ్య విలాస్ రావు ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి జిల్లా కార్యదర్శి కె చందు యాదవ్ జిల్లా ఉపాధ్యక్షుడు హరి సింగ్ నాయక్ జిల్లా కార్యవర్గ సభ్యులు సక్కురు నాయక్ నరేందర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రావి ర్యలా లో వృద్ధురాలి హత్య చేసిన వ్యక్తులు రిమాండ్

జిల్లేడు- చౌదరి గూడెం. మేజర్ న్యూస్:(. ఏప్రిల్.9): చౌదరి గూడెం మండల పరిధిలోని రావి ర్యాల గ్రామములో శనివారం నాడు రాత్రి సమయములో మృతురాలు ను హత్య చేశారని నడిమింటి మంజుల పిర్యాదు చేసింది అని ఎస్ ఐ విజయ్ తెలిపారు. ఎస్ ఐ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వృద్ధురాలి నీ పోస్ట్ మార్టం నిమిత్తం షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి కి పంపించామని. ఎస్ ఐ తెలిపారు. పోస్ట్ మార్టం రిపోర్ట్ లో వృద్ధురాలిని కొట్టి చంపారు అని రిపోర్టు ప్రకారం మృతురాలి కుమారుడు గౌటురి ఎల్లారెడ్డి నీ. కోడలు స్వరూప ను మంగళ వారం నాడు రిమాండ్ కు పంపించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు.

# మత విద్వేషాలు రెచ్చగొట్టి చిచ్చు పెడుతున్నారు

**మొదటిపేజీ తరువాయి...**

మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నిరుపేదల కోసం స్వచ్ఛబారత్ తీసుకువస్తామని అధికారంలోనికి రాకముందు మాటలు చెప్పిన బీజేపి ప్రస్తుతం గ్యాస్, పెట్రోల్ దరలు పెంచి ప్రజలను దగా చేసిందన్నారు. దేశ వ్యాప్తంగా 16 వేల కోట్ల లీటర్ల పెట్రోల్ వాడకం జరుగుతుందని ఈ ధరల పెంపు కారణంగా 32 వేల కోట్ల భారం ప్రజలపై పడుతుందన్నారు. ఓ వైపు ప్రపంచ వ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు తగ్గితే ఇక్కడ మాత్రం పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుచేటన్నారు. 15 నెలల కాలంలోనే తొమ్మిది సార్లు పెట్రోల్ ధరలను పెంచడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రు. 500 కే కాంగ్రెస్ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌లను అందజేస్తుందని, పెరిగిన ధరల కారణంగా ప్రభుత్వంపై భారం పడితే ప్రజలపై భారం పడినట్లు కాదా అని వారు ప్రశ్నించారు. రైల్వే స్టేషన్‌లు, స్టీల్ ప్లాంట్లు, విమానాశ్రయాలు ఇలా ప్రతి రంగాన్ని ప్రైవేటు పరం చేస్తూ దేశాన్ని దోచుకుతింటున్న బీజేపికి ప్రజలు బుద్ది చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. తెలంగాణకు చెందిన వ్యక్తులు కేంద్ర మంత్రులుగా ఉన్నప్పటికి రాష్ట్రానికి ఒరిగిందేమి లేదని, డిల్లీ వెల్లి సలాములు కొట్టి రావడం తప్ప ప్రజల కోసం వారు చేసిందేమి లేదని మండిపడ్డారు. ప్రజల తరపున బీజేపిపై పోరాటానికి కాంగ్రెస్ సిద్దమవుతుందన్నారు. బీజేపి అంటేనే భారతీయ జనద్రోహుల పార్టీ అని వారు ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, కాంగ్రెస్ నాయకులు పి.రఘు, మున్సిపల్ మాజీ చైర్మెన్ విశ్వం, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, యువజన కాంగ్రెస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందెమోహన్, నాయకులు గంగనమోని సత్తయ్య, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

### జల్ పల్లిలో నీటి సమస్య రాకుండా

# చర్యలు తీసుకోవాలి

**మొదటిపేజీ తరువాయి...** ఈ మేరకు మంగళవారం జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో జలమండలి అధికారులతో, మున్సిపల్ కమిషనర్, స్థానిక నాయకులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీ ప్రజలకు ఎటువంటి త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాటర్ లైన్మెన్లు ఎప్పటికప్పుడు కాలనీలో మంచినీటినీ అందించేందుకు కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్, జలమండలి అధికారులు, వాటర్ లైన్మెన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రోగుల రక్తాన్ని తాగుతున్నారు..!

**మొదటిపేజీ తరువాయి...** దీన్ని అవకాశంగా చేసుకుని వికారాబాద్‌లో కొంత మంది డాక్టర్లు, వైద్య సిబ్బంది, ల్యాబ్ నిర్వాహకులు సామాన్య ప్రజలను నిలువునా దోచుకుంటున్నారు. దీనికి తోడు చాలా మంది డాక్టర్లు పూర్తి స్థాయిలో వైద్యపరీక్షలు చేయడం, రోగులను చూడటమే మానేశారు. ఆసుపత్రికి వెళ్ళగానే, సమస్య ఏమిటో చెప్పకుండానే ల్యాబ్ పరీక్షలకు చీటీలు రాయించేస్తున్నారు. ఇక్కడి నుండే దోపిడి మొదలవుతుంది. కార్పొరేట్ స్థాయిలో నిర్వహించే ఎండోస్కోపీ వంటి పరవీక్షలు పక్కన పెడితే సాధారణ రక్తపరీక్షల్లోనే రోగుల రక్తం తాగేస్తున్నారు. వికారాబాద్ పట్టణంలో100కు పైగా రక్త పరీక్షలు నిర్వహించే ల్యాబ్లు ఉన్నాయి. వీటిలో 80శాతం ఆసుపత్రులకు అనుబంధంగా ఉన్నవే. వీటిలో ఒక్కో ల్యాబ్లో వివిధ రకాల పరీక్షల పేరుతో రోజూ సమాన్య ప్రజల రక్తాన్ని పీల్చుకుంటున్నారు. మామూలుగా ప్రజలకు మెడికల్ పై అంతగా అవగాహన లేకపోవడంతో ల్యాబ్ నిర్వహకులు ఎంతంటే అంత వసూలు చేస్తున్నారు.

**వైద్యులకు ఫర్సంటేజ్‌లు..!**

ల్యాబ్ నిర్వహకుల వద్దకు రోగులును పంపితే వారు వైద్యులకు పర్సంటేజీలు అందజేస్తారు. వివిధ పరీక్షల పేరుతో వైద్యులకు పర్సంటేజీ రూపంలో అందే మొత్తం భారీ గానే ఉంటోంది. అవసరం లేకపోయినా హిమోగ్లోబిన్ పరీక్ష, కొల స్ట్రాల్, షుగర్, కిడ్నీకు సంబంధించి బ్లడ్ యూరియాతో పాటు హెచ్ ఐవీ పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. చేసేది లేక రోగులు కూడా పరీక్షలు చేయించుకుంటున్నారు. మరో వైపు ల్యాబ్లలో టెక్నీ షియన్ కోర్సులు పూర్తి చేసిన వారే రక్త పరీక్షలు చేయాలి. ఇందులో అనుభవం ఉన్న వారు పెద్ద స్థాయి పరీక్షలు చేయాలి. అయితే ఎటువంటి కోర్సు చేయని వారు కూడా కొంత అనుభవంతో పరీక్షలు చేస్తున్నారు. ఈపరీక్షల ఫలితాలలో అనేక పొరపాట్లు నమోదవుతున్నాయి. ఈ రిపోర్టుల ఫలితాలతో వైద్యులు చికిత్స చేస్తుండటంతో మరో వ్యాధికి గురి కావాల్సి వస్తోంది.

**నిబంధనలు ఇలా..** రక్తపరీక్షా కేంద్రాలు ఏర్పాటుకు తప్పనిసరిగా వైద్య ఆరోగ్య శాఖ అను మతులు పొందాలి. ఆయా కేంద్రాలలో ఎలాంటి పరీక్షలు నిర్వహిస్తారో రాతపూర్వకంగా తెలియజేయాలి. అలాగే ఏఏ పరీక్షలు నిర్వహిస్తున్నారో కూడా బోర్డులు ఏర్పాటు చేయాలి. ఏఏ పరీక్షలకు ఎంత నగదు వసూలు చేస్తారో తెలియజేయాలి. ప్రతి ఐదేళ్లకోసారి తప్ప నిసరిగా రిజిస్ట్రేషన్ పునరుద్ధరించుకోవాలి. కానీ సగానికి పైగా ల్యాబ్లలో అర్హులైన పారామెడికల్ సిబ్బంది ఉండరు. ఒకే వ్యక్తి రెండు మూడు ల్యాబ్లో పని చేస్తుంటాడు. ల్యాబ్లు ఎటువంటి బోర్డులు ఉండవు. సంధులు.. గొంధుల్లో చిన్న ఇరుకు గదుల్లో ల్యాబ్లను ఏర్పాటు చేస్తున్నారు. అయినా అధికారులకు పట్టడం లేదు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఈ ల్యాబ్లు తమకు పట్టవన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఏవైనా ఫిర్యాదులు అందితే తప్ప వారిలో చలనం ఉండదు.

**కనిపించని డిఎం ఎచ్‌ఓ వెంకట రమణ తనిఖీలు**

వికారాబాద్‌కు ఏ అధికారి వచ్చిన ఇక్కడ కొనసాగే మెడికల్ మాఫియాకు అడ్డుకట్ట వేయడం లేదు. వైద్యాధికారులు ప్రైవేట్ ఆసుపత్రులతో కుమ్మక్కై వారు ఎలాంటి అక్రమాలకు పాల్పడిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. వికారాబాద్‌లో ఏ ఒక్క ఆసుపత్రి కూడా క్లీనికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2010 నిబంధనలు పాటించడం లేదు. అయితే ప్రస్తుత డిఎం ఎచ్ఓ వెంకట రమణ వికారాబాద్ జిల్లాకు బదిలీపై వచ్చి సుమారు 6 నెలలు కావస్తున్నా ఇప్పటి ఏ ఒక ప్రైవేట్ ఆసుపత్రి, ల్యాబ్‌లను తనిఖీ చేసిన దాఖలాలు లేవు. ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నప్పటికి వాటిపై డిఎం ఎచ్ఓ చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. అదేవిధంగా వికారాబాద్‌లో ఆర్‌ఎంపిలు రాజ్యమేలుతున్నారు. ఎలాంటి అర్హత లేని ఆర్‌ఎంపిలు కూడా రోగులకు చికిత్స చేస్తున్నారు. గతంలో కొందరి ఆర్‌ఎంపీలపై కేసులు నమోదు అయినప్పటికి ప్రస్తుతం వారి క్లీనిక్‌లను ధర్జాగా కొనసాగిస్తున్నారు. వికారాబాద్ లో ఇంత జరుగుతున్నా వైద్యాధికారులు మౌనం వహించడంలో అంతర్యం ఏమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల నుండి వైద్యాధికారులు మామూళ్లు ముట్టజెప్పడంతోనే వారు మౌనం వహిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

# కాంట్రాక్టర్ గిదేంది....!

- ఆసుపత్రి మురుగు నీటిని చెరువులో కలుపుతారా...
- సెప్టిక్ ట్యాంక్ నిర్మించి అందులోకి పంపాలని డిమాండ్ చేస్తున్న కీసర స్నేహ కాలనీ వాసులు



కీసర ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అండర్ గ్రౌండ్ పైపులు చెరువులోకి వేస్తున్న దృశ్యం.

కీసర,మేజర్ న్యూస్,(ఏప్రిల్ 08)ఃకీసర మండల ఆరోగ్య కేంద్రం వద్ద నూతనంగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంకు నిదర్శనంగా కనిపిస్తున్నాయి. దమ్మాయిగూడ మున్సిపల్ నిధులతో ప్రభుత్వ ఆసుపత్రి మరమ్మతులు, అండర్ గ్రౌండ్ పనులు చేపడుతూనే ఆ మురికినీటిని ఆసుపత్రి ముందుబాగంలోని చెరువులోకి వదిలెందుకు పైపులు వేస్తుండటం బాధ్యతరహితంగా కనిపిస్తుంది. ఆసుపత్రి ముందుబాగంలోని చెరువుకు పక్కన అనుకోని మహిళ సమాఖ్య కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, బాలికల హాస్టల్‌తో పాటు స్నేహ కాలనీ ఉంటుంది. బండపై ఉన్న ఆ చెరువులోకి ఆసుపత్రి నుండి వచ్చే వ్యర్థ నీటితో దుర్వాసన రావడమే కాకుండా దోమలు, ఈగలు పెరిగిపోయి చుట్టుపక్క ల వారందరు రోగాల బారిన పడే అవకాశం ఉందని స్నేహ కాలనీ వాసులు కోరుతున్నారు. చెరువుకు అనుబంధంగా మరో రెండు చెరువులు గోలు సులుగా వుంటాయని దాంతో అవని మురికిగా మారాయని కాబట్టి కాంట్రాక్టర్ బాధ్యతతో సెప్టిక్ ట్యాంక్ నిర్మించి ఆ నీటిని అందులోకి వదిలేయాలని కోరారు. కాదని నిర్లక్ష్యం చేస్తే మున్సిపల్ కార్యాలయం ముందు నిరసనకు దిగుతామని హెచ్చరించారు.



నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్న స్నేహ కాలనీ వాసులు.



ప్రభుత్వ కార్యాలయాల మధ్యన ఉన్న చెరువు.

# ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ

- రాజకీయ నేతలతో తహసీల్దార్ సమావేశం

కొడంగల్, ఏప్రిల్ 8 (మేజర్ న్యూస్): ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ అని తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబరు నెలల్లో ఒకటో తేది నాటికి 18 ఏళ్లు నిండిన అర్హులైన వారందరూ ఆన్‌లైన్‌లో ఓటరుగా నమోదు చేసుకోవచ్చు అన్నారు. అదే విధంగా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులకు దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. ఓటరుగా నమోదు చేసుకునేందుకు రాజకీయ నాయకులు అవగాహన కల్పించాలని కోరారు. అదే విధంగా పోలింగ్ బూత్‌ల వారీగా బీఎల్‌లను నియమించుకోవాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్‌లు అనిత, శ్రీనివాస్, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.




రాజకీయ నేతలతో మాట్లాడుతున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

## ప్రమాదకర స్థితిలో చీర్యాల బస్టాండ్

*మొదటిపేజీ తరువాయి...*

ఈ పరిస్థితుల్లో ప్రయాణికులు బస్సుల కోసం నిలబడటం ప్రాణాలతో పంచుకునే ఆటవలే మారుతోంది. ప్రతి రోజూ వందల మంది ప్రయాణికులు ఆ బస్ స్టాండ్‌ను ఉపయోగిస్తున్నారు. గాలి, వాన వచ్చినప్పుడు షెడ్డు ఊగిపోతూ, ఎప్పుడైనా నేలకొరిగేలా కనిపిస్తోంది. ఒక్కసారి అయినా ఎవరి మీదైనా పడితే తీవ్ర ప్రాణ నష్టం జరుగుతుంది అనే భయం ప్రజల్లో ఉంది. ప్రజల ప్రాణాలకు ప్రాధాన్యం ఇస్తే, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఈ బస్ స్టాండ్‌ను పునర్నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలా జరగిందని వారు ఆరోపిస్తున్నారు.

## లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ




కొడంగల్, ఏప్రిల్ 8 (మేజర్ న్యూస్): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని నర్సాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ హేమలత నర్సిములు, కురుమ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.నాగప్ప మంగళవారం రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దస్తప్ప, వెంకటమ్మ, డీలర్ వెంకటప్ప, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేడు తాండూరులో జరిగే ప్రోగ్రామ్సలల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే

- అన్నదాన సత్రం ప్రారంబించ నున్న ఎమ్మెల్యే బుయ్యని



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08)ః తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నేడు బుధవారం నాడు తాండూరులో జరిగే వివిధ కార్యక్రమాలల్లో పాల్గొననున్నారు. ఎమ్మెల్యే బుయ్యని వివిధ శాఖల అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి పలు చోట్ల ఏర్పాటు చేసిన ప్రోగ్రామ్స్ లల్లో పాల్గొననున్నారు. ముందుగా ఉదయం పూట శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి వారి సన్నిధిలో కొత్తగా నిర్మించిన అన్నా దానం సత్రంను ప్రారంభించానున్నారు. 11 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను పంపిణీ చేయనున్నారు. మధ్యాహ్నం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. సాయంత్రం తాండూరు టౌన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలసమావేశంలో పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు ఒక ప్రకటనలో మంగళవారం సాయంత్రం పేర్కొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు

- మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహనలో ఎస్సై జీవీ.సత్యనారాయణ




కొడంగల్, ఏప్రిల్ 8 (మేజర్ న్యూస్): విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని కొడంగల్ ఎస్సై జీవీ.సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటి డ్రగ్స్ కమిటీ కో–ఆర్డినేటర్ ఆర్.శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలతో కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఎస్ కో ఆర్డినేటర్ టి.రామ్‌బాబు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఆర్.శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

▶▶ రోహింగ్యాలకు జల్ పల్లి అడ్డాగా మారింది ▶▶ కేంద్ర పథకాలు ప్రజలకు తెలిసేలా కార్యకర్తలు కృషి చేయాలి

▶▶ శ్రీరామ కాలనీలో బిజెపి జెండా ఆవిష్కరణలో అందేలా శ్రీరాములు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08):తెలంగాణలో బిజెపి దినదినాన అభివృద్ధి చెందుతుందని,వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందేలా శ్రీరాములు యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో బిజెపి, బిజెవైఎం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో అందేలా శ్రీరాములు ముఖ్యఅతిథిగా పాల్గొని బిజెపి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ. మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ అభివృద్ధిలో వెనుకబడిందని, కాలనీలో రోడ్లు లేక, ఎక్కడ చూసినా డ్రైనేజీ మురుగు నీరు, చెత్తా చెదారం, పందులతో దర్శనమిస్తున్నాయన్నారు. నగరానికి సమీపంగా ఉన్న అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయి, కానీ శ్రీరామ కాలనీ మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీలో అత్యధికంగా ఇంటి పన్నులు శ్రీరామ కాలనీ నుంచే అధికారులు వసూలు చేస్తు, అభివృద్ధి మాత్రం మరో వర్గా ప్రాంతానికి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు రోహింగ్యాలను పెంచి పోషిస్తున్నాయని, వారిని ఓటు బ్యాంకు గా తయారుచేసి ఎన్నికల్లో ఉపయోగించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జల్ పల్లి మున్సిపాలిటీ రోహింగ్యాలకు అడ్డాగా మారిందని, రోహింగ్యాల వల్ల రాష్ట్రానికి, దేశానికి ప్రమాదం పొంచి ఉందని అలాంటి రోహింగ్యాలని ప్రభుత్వం గుర్తించి, వారికి అందుతున్న ప్రభుత్వ ఫలాలను, గుర్తింపు కార్డులను రద్దుచేసి తిరిగి వారి సొంత దేశానికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి దేశం కోసం, ప్రజల అభ్యున్నతి కోసం పనిచేస్తుందని, దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపించిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోదికే దక్కిందన్నారు. అలాంటి పార్టీలో భాగస్వామ్యం అవడం మనమందరం అదృష్టంగా భావించాలని అన్నారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు కేంద్ర పథకాలు ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు వివేకానంద గౌడ్, జిల్లా మాజీ అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు గణపతి చించోలే, రంగారెడ్డి జిల్లా దిశా కమిటీ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, జల్ పల్లి మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షులు పెబ్బేటి నాగార్జున, జిల్లా కార్యవర్గ సభ్యులు శాంత్ కుమార్, జల్ పల్లి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్,మున్సిపాలిటీ బిజెపి ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గోడ హరికృష్ణ, బీజేవైఎం ఉపాధ్యక్షులు రాజేందర్, బీజేవైఎం కార్యదర్శి శివకుమార్, ఆకాష్, భరత్, శ్రీనివాస్, మల్ రెడ్డి, కిట్టు, అనిల్, హరి, తారారం, బిజెపి, బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

# యాంత్రిక జీవితానికి దూరంగా కుటుంబ సమ్మేళనం



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08): యాంత్రిక జీవితంలో పడిన నేటి సమాజంలో ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలుకరించుకునే పరిస్థితి లేకుండా పోయిన ఈ రోజుల్లో తాత, అమ్మమ్మ కుటుంబ సభ్యులను కలవాలనే సంకల్పంతో అందరూ కలిశారు. ఆప్యాయంగా ఒకరినొకరు పలుకరించుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారిని ఒక చోటకు తీసుకువచ్చి ఆత్మీయ కుటుంబ సమ్మేళనాన్ని నిర్వహించారు. రావులకోళ్ల రాజు ఈ కార్యక్రమానికి బాధ్యత తీసుకొని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. దివంగత కుమ్మరి రాజయ్యకు ఇద్దరు కుమారలు, ఐదు మంది కూతుళ్లు సంతానమని తెలిపారు. వారి పిల్లల పిల్లలు సుమారుగా 50 మందికి పైగా ఉంటామని తెలిపారు. ప్రస్తుతం యాంత్రిక జీవితం గడుపుతున్న రోజుల్లో కుటుంబ సభ్యులందరినీ ఒకే వేదికపై కలపాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ఎన్నో రోజుల నుంచి చేస్తున్న ప్రయత్నం ఫలించిందన్నారు. తమ కుటుంబ సభ్యులందరం చిలుకూరులోని ఓ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ కుటుంబ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇలా అందరం ఒకే చోట కలవడం వల్ల కుటుంబ సభ్యులందరూ ఒకరికొకరు సంతోషంగా గడిపారన్నారు. ప్రతి కుటుంబంలో చిన్న చిన్న కారణాలతో విడిపోతున్నారని, అలా కాకుండా అందరూ కలిసి మెలసి ఉండాలని ఆకాంక్షించారు. ఇలా ఉండటం వల్ల ఆత్మీయ అనురాగాలు పెరగడంతో పాటు జీవించిన న్ని రోజులు సంతోషంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిలివేరి ఎల్లమ్మ రాజయ్య కుటుంబ సభ్యులు, కూతుళ్లు, అల్లుళ్లు, మనవళ్లు, మనవరాళ్లు, ముని మనవళ్లు, ముని మనవరాళ్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం బిజెపితోనే సాధ్యం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08) ప్రజా సంక్షేమం, సుస్థిర పాలన బిజెపితోనే సాధ్యమని బిజెపి ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షులు విక్రం రెడ్డి చెప్పారు. మంగళవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 11 వ వార్డు 178వ బూత్ లో బీజేపీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ కమిటీ అధ్యక్షులు బైకని అశోక్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మున్సిపాలిటీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద జాతీయ పార్టీ బిజెపి అని, దేశ రక్షణ బిజెపితోనే సాధ్యమని వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, మాజీ వైస్ చైర్మన్ దుర్గయ్య, నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చెక్కల లక్ష్మణ్, కల్వకుర్తి నియోజకవర్గం కో కన్వీనర్ గోరటి నరసింహ నాయకులు బైకని శ్రీశైలం యాదవ్, సుందూరు శేఖర్, పెద్దయ్య, శేఖర్, వెంకటయ్య, జమ్ముల శేఖర్, సింహాద్రి, నారాయణ, యాదయ్య, నందు, మహేష్, వినయ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08): నెలల కాలంగా పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయితీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నర్సింహ్మారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ ఎంపిడివో బన్సిలాల్‌కు వినతి పత్రం అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జీపి కార్మికులకు రెండు నెలల వేతనాలు మాత్రమే అకౌంట్లలో వేశారని మరో మూడు నెలల వేతనాలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అదేవిదంగా జీపి కార్మికులకు పిఎఫ్, ఇన్సురెన్స్ సౌకర్యం లేదని వెంటనే వారికి ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. జీపి కార్మికులకు పర్మినెంట్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, నిరు పేదలే కార్మికులుగా పనిచేసస్తున్నారని సకాలంలో వారికి వేతనాలు చెల్లించకుంటే వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయమై ఎంపిడివో స్పందిస్తూ తమ పరిధిలోని అంశాలను వెంటనే పరిష్కరిస్తామని, కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకు పోతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి బుద్దుల జంగయ్య, డివిజన్ ఉపాధ్యక్షులు రాజునాయక్, శంకర్‌నాయక్, జిపి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సమతుల్యా ఆరోగ్యకమైన ఆహారం తీసుకోవాలి

## మహేశ్వరం సెక్టార్ సీడీపీవో శాంతిశ్రీ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 08): తల్లులు సమతుల్య ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని మహేశ్వరం సెక్టార్ సీడీపీవో శాంతి శ్రీ అన్నారు. పోషణ్ పక్వాడా 2025 లో ఏప్రిల్ 8 నుండి 22 వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా మంగళవారం కందుకూరు మండలం కొత్తూరు అంగ న్వాడీ కేంద్రంలో గర్భిణీలు, తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. శాంతి శ్రీ మాట్లాడుతూ.... గర్భం దాల్చిన నాటి నుండి పిల్లలు రెండవ పుట్టిన రోజు వరకు 1000 రోజులు శారీరక పెరుగుదల, అభివృద్ధి అత్యంత కీలకమైనవని అన్నారు.పోషన్ అభియాన్ జీవితంలోని మొదటి వెయ్యి రోజులపై ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుందన్నారు. బాల్యంలోనే ఎదుగుదల, రక్తహీనత నివారించడంలో సమతుల్యమైన ఆహారం ప్రముఖ పాత్ర పోషిస్తుందని లబ్దిదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఇందిర, అంగన్‌వాడీ టీచర్ గోవిందమ్మ,తల్లులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ మండల కార్యదర్శిగా రాచకొండ సురేష్

## నియామకపత్రం అందజేసిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08) : కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల కార్యదర్శిగా మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన రాచకొండ సురేష్‌ను నియమించారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే చేతులమీదుగా నియామకపత్రం అందుకున్నారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీలో సేవాదళ్ పాత్ర అతి ముఖ్యమైనదని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు రమాకాంత్ రెడ్డి , పెర్క మూర్తి, సేవాదళ్ నియోజకవర్గ అద్యక్షుడు శ్యామ్, మండల అద్యక్షులు శ్రీధర్, మండల నాయకులు బూరుగు ఐలేష్ యాదవ్, కసరమోని రాజేష్ యాదవ్, గోపాల్, ప్రవీణ్, శివ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత ఫించన్లపై స్పెషల్ ఫోకస్

- మృతుల కేసులు అప్‌డేట్ చేసి స్పౌజ్‌కి ఫించన్ ఇవ్వండి
- అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆదేశం



సమావేశంలో అధికారులను అదేశిస్తున్న అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



సమావేశంలో జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



సమావేశంలో పాల్గొన్న సంబంధిత అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08)ః జిల్లాలో పెండింగ్‌లో ఉన్న చేయూత ఫించన్లను తక్షణమే పరిశీలించి, మృతుల పేర్లలో ఉన్న కేసులను అప్‌డేట్ చేసి, వారి భార్యలకు ఫించన్ అందేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, బ్యాంకులు, పోస్టాఫీసుల్లో నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఫించన్లను మండలాల వారీగా విచారించి, సమస్య ఏంటో గుర్తించాలన్నారు. ముఖ్యంగా మరణం, వలస, ఆధార్ సమస్యల కారణంగా పెండింగ్‌లో ఉన్నవి పరిష్కరించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో టాయిలెట్లు, మంచినీరు, విద్యుత్ వంటివి అందుబాటులో లేకపోతే వెంటనే ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి అంగన్‌వాడీకి వాటర్ ఫిల్టర్లు ఇవ్వాలని, పాత కట్టడాలను పునర్నిర్మించాలని సూచించారు. ఎన్యూమరేటర్లుగా పనిచేసిన అంగన్‌వాడీ టీచర్లకు జీతాలు జనరల్ ఫండ్స్ నుంచే చెల్లించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల విషయంలో కొందరు మున్సిపల్ కమిషనర్లు పునఃపరిశీలన చేయాలన్నారు. విద్యార్థుల యూనిఫారంలు స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టించి, సమయానికి పంపిణీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ కాంతమ్మ, డీఆర్‌డీఓ సాంబశివరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మోసిస్, హౌసింగ్ ఈఈ రమణమూర్తి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

# జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్రకు స్పందన...

- వారం పాటు యాత్ర కొనసాగుతుంది
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప



తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్( ఏప్రిల్ 08):పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాతపై అనుచిత వాక్యాలు చేసిన హోం శాఖ మంత్రి అమిషా మాటలు వెనుకకు తీసుకోవాలని, భారత రాజ్యాంగాన్ని నడుపుతున్న రాజ్యాంగ నిర్మాతపై చేసిన వాటిపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్యే సోనియా గాంధీ రాహుల్ గాంధీ పిలుపుమేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాండూరు శాసనసభ్యులు బుయాని మనోహర్ రెడ్డి ఆదేశాల అనుసారంగా స్వతంత్రంలో కీలక భూమి పోషించిన మహనీయుల ఆత్మ గౌరవం కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమాన్ని తాండూరు మండల పార్టీ అధ్యక్షులు జన్య నాగప్ప ఆధ్వర్యంలో నిర్వహించగా. ముఖ్య అతిథులుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్,తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని తాండూర్ మండలంలోని చెన్గెస్పూర్,ఎల్మకన్య, చెంగోల్, చింతామణిపట్నం, పార్వతా పూర్ గ్రామాలల్లో పాదయాత్ర ద్వారా నినాదాలు చేస్తూ మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల లు వేసి నివాళులు అర్పించామని చెప్పారు. ఇట్టి యాత్ర మరో వారం రోజులు పాటు కొనసాగుతుందని వెల్లడించారు. తాండూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుపాకుల అనిల్ కుమార్ , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, మార్కెట్ కమిటీ, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, రాంచంద్ర రెడ్డి,గౌడి రాము, పండరి, జగదీశ్, చరన్, పర్వతాపూర్ నరసింహారెడ్డి, శివ గౌడ్, చింతామణి పట్నం రమేష్ యాదప్ప,శ్రీనివాస్ రెడ్డి, రాంచేందర్, బ్రహ్మానందరెడ్డి, వడ్డే కృష్ణయ్య, నరసింహారెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, చిన్న ఎల్లి రవి, జెటికెని బీరప్ప, చిన్నెల్లి వెంకటప్ప, చాకలి బసంత్, శ్రీనివాస్,ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బక్కని నర్సింగ్ రావుకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ బాధ్యతలు

- జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పత్తి కుమార్ ఉత్తర్వులు జారీ





టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ చేతులమీదుగా ఉత్తర్వులు స్వీకరణ.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్‌గా బక్కని నర్సింగ్ రావు ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ సెల్ చైర్మన్ నాగరిగారి ప్రీతం ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పత్తి కుమార్ నియమించారు. ఈ నియామక పత్రాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ చేతుల మీదుగా బక్కని నర్సింగ్ రావుకు అందజేశారు. ఈ సందర్భంగా బక్కని నర్సింగ్ రావు మాట్లాడుతూ "నన్ను ఈ పదవికి నియమించిన టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పత్తి కుమార్ లకు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎస్సీ విభాగ అభివృద్ధి కోసం కట్టుబాటుగా పనిచేస్తాను. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ సమాజ సమస్యలను గుర్తించి, పార్టీస్థాయిలో పరిష్కారం కోసం కృషి చేస్తాను. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిష్టగా సేవ చేస్తాను" అని తెలిపారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మీసాల మల్లేష్, జిల్లా ఆర్య వైశ్య మహాసభల అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్తా, కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలా కృష్ణ యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల వేణుగోపాల్, చీర్యాల గ్రామ మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్, పార్టీ సీనియర్ నాయకులు ఏలూరి శ్రీనివాస్, కంచెమీది సంతోష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ




కొడంగల్, ఏప్రిల్ 8 (మేజర్ న్యూస్): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని నర్సాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ హేమలత నర్సిములు, కురుమ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.నాగప్ప మంగళవారం రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దస్తప్ప, వెంకటమ్మ, డీలర్ వెంకటప్ప, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత వసతితో కూడిన శిక్షణ, ఉద్యోగ అవకాశం...

- జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08):శ్రీ మంత్ర టెక్నాలజీస్ సంస్థ నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ ఒక ప్రకటన తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు ఏప్రిల్ 10 గురువారం ఉదయము 10:30 గంటలకు " జాబ్ మేళా " ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీ మంత్ర టెక్నాలజీస్ సంస్థలో సుమారు 50 బ్రాడ్బ్యాండ్ టెక్నీషియన్ – టెలికాం సెక్టార్, డాక్యుమెంటేషన్ ఎగ్జిక్యూటివ్ – లాజిస్టిక్స్ సెక్టార్, MIS డేటా అనలిస్ట్ ఫైనాన్సియల్ సర్వీసెస్ –BFSI సెక్టార్ అను ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించ బడును వీటికి 18నుంచి 27 సంవత్సరం లోపు నిరుద్యోగ యువతీ యువకులు అందరూ అర్హులని ఆయన తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి పదవ తరగతి ఇంటర్మీడియెట్,ITI, డిగ్రీ, డిప్లమా, ఇంజనీరింగ్ విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఇట్టి ఉద్యోగాలు హైదరాబాద్‌లో ఉన్నాయని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక అయినా వారికీ ఉచిత వసతితో కూడిన శిక్షణ మరియు ఉద్యోగ అవకాశం కల్పించబడును అని ఆయన అన్నారు ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ప్రకటనలో తెలిపారు.

## బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం...





కీసర,మేజర్ న్యూస్ (ఏఫ్రిల్ 08): శ్రీ శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మి నరసింహ స్వామి వారి 17వ వార్షిక బ్రహ్మోత్సవాలకి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ మరియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతంలకు బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ ఆలయ ఫౌండర్ – చైర్మన్ మల్లారపు లక్ష్మినారాయణ, ధర్మకర్త శ్రీహరిలు ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి...

- కాంగ్రెస్ నాయకులు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08)ః గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని సాల్విడ్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని సాల్విడ్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం రూ.6 లక్షలతో సిసి రోడ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి గ్రామంలో సిసి రోడ్డు నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలయ్య, రాములు మాజీ ఎంపిటిసి నరసింహులు, యువ నాయకులు లేగల నర్సింలు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న నూతన సీసీ రోడ్డు పనులకు మోక్షం



## – అంకం శ్రీనివాస్ చొరవతో పరిష్కారం
## – సంతోషం వ్యక్తం చేసిన ప్రజలు

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08): ఏళ్ల తరబడి ఎదురు చూసిన సమస్యకు పరిష్కారం లభించింది. నూతన సీసీ రోడ్డు సమస్యకు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్ శాశ్వత పరిష్కారం చూపారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హిమగిరినగర్ కాలనీలో సీసీ రోడ్డు పెండింగ్‌లో ఉండటంతో సమస్యను పరిష్కరించాలని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్రను కోరారు. ఈ మేరకు కాలనీవాసులతో కలిసి కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం అంకం శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సహకారంతో ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లకు శాశ్వత పరిష్కారం చూపడం జరిగిందన్నారు. ఈ రోడ్లను వేయడానికి పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగి విసిగిపోయినట్లు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగానే ఆయన వెంటనే స్పందించి సీసీ రోడ్లను వెంటనే వేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సిఫార్సు పత్రాన్ని కమిషనర్‌కు మంగళవారం అందించామన్నారు. కమిషనర్ వీలైనంత త్వరగా కాలనీలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి రమేష్, సంతోష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడిని నిరసిస్తూ న్యాయవాదుల విధుల బహిష్కరణ




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08) హైదరాబాదులో న్యాయవాది మహమ్మద్ ముజ్తబా అలీ పై జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యాదిలాల్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం న్యాయవాది పై దుండగులు విచక్షణారహితంగా కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని చెప్పారు. న్యాయవాదులపై దాడులు సరికాదని, ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి అడ్వకేట్ రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన నిందితులను శిక్షించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ జరిపి నిందితులకు శిక్ష విధించేల చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మల్లేపల్లి జగన్, బండెల సుధాకర్ రెడ్డి, అసోసియేషన్ ఉపాధ్యక్షులు రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్, క్రీడ సంస్కృతిక కార్యదర్శి శేఖర్, కోశాధికారి కొప్పు కృష్ణ, గ్రంథాలయ కార్యదర్శి వస్పుల మల్లేష్, న్యాయవాదులు గణేష్, సంతోష్, మల్లేష్, దేవేందర్, శ్రీనివాస్, శిరీష్, సర్దార్ నాయక్ తదితరులున్నారు.

# ఘనంగా మాజీ సర్పంచ్ నాగేష్ యాదవ్ జన్మదిన వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08): నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ నాగేష్ యాదవ్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని పార్టీ ప్రధాన కార్యదర్శి మైలారం ప్రదీప్‌కుమార్ అన్నారు. మంగళవారం నాగేష్ యాదవ్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైలారం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల కోసం పని చేసే నాగేష్ యాదవ్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయనను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ డైరెక్టర్ డి.బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన డిగ్రీ అడ్మీషన్లు

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08): మున్సిపల్ పరిధిలోని నూర్ ఇంజనీరింగ్ కళాశాల భవనంలో కొనసాగుతున్న గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరేందుకు అడ్మీషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతాపోలె తెలిపారు. డిగ్రీ పథమ సంవత్సరంలో ఉన్నటుంటి ఎంపిసి, ఎంజెడ్‌సి, బిజెడ్‌సి, ఎంపిసిఎస్, బీఏ, బీకామ్ కోర్సులలో చేరేందుకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థినుల డిగ్రీ కోర్సులలో అడ్మీషన్లకై నేరుగా కళాశాలను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకోసం 9703441345,8464006525, 7702156402 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# కోకాపేట్ అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08): గండిపేట్ మండలంలో అక్రమ నిర్మాణాలను సహించేది లేదని గండిపేట్ మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లాలో గండిపేట్ మండలంలోని కోకాపేట్‌లో అక్రమ నిర్మాణాలను ఆయన ఆదేశాలతో గండిపేట్ రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. నార్సింగి మున్సిపాలిటీలోని కోకాపేట్ సర్వే నెంబర్ 100 లో అక్రమ నిర్మాణాలను అధికారులు పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేశారు.

# డ్రైనేజీ సమస్యకు పరిష్కారం: షేక్ అఫ్జల్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08):వాదియే ముస్తఫాలో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపారు మాజీ కౌన్సిలర్ షేక్ ఫమీద అఫ్జల్. గత కొన్ని రోజులుగా డ్రైనేజీ సమస్యతో జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి వాదియే ముస్తఫాలో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మాజీ కౌన్సిలర్, మున్సిపల్ సిబ్బందితో కలిసి మంగళవారం డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు.

# ఆలయంలో పూజలు నిర్వహించిన ఘనాటే రాజు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08):శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీరామ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొని, స్వామివారి ఆశీస్సులు తీసుకున్న సామాజిక సంఘ సేవకులు గనాటే రాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. శ్రీరామ కాలనీ ప్రజలకు సీతారాముల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, విజయ్ పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులను చేపట్టండి

★మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08):జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ, బృందావన కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ వేసి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని 18వ వార్డు మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, కమిషనర్ వెంకట్రామ్ ను కోరారు. ఈ మేరకు మంగళవారం మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ స్థానిక కాలనీ ప్రజలతో కలిసి జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. బృందావన కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీంతో ప్రయాణానికి ఆటంకం కలుగుతుందన్నారు. బృందావన కాలనీలో డ్రైనేజీ పైప్ లైన్ వేసి మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

# కిస్మత్‌పూర్ ఇందిరమ్మ కాలనీలో చలివేంద్రం ప్రారంభించిన నిరుడు శేఖర్




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08): చలివేంద్రాలు వేసవి కాలంలో ఎంతో మంది ప్రజలు సేద తీరడానికి ఉపయోగపడుతాయని నిరుడు శేఖర్ అన్నారు. మంగళవారం కిస్మత్‌పూర్ ఇందిర మ్మ కాలనీలో నిరుడు శేఖర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరుడు శేఖర్ మాట్లాడుతూ.. వేసవికాలంలో చలివేంద్రాలతో ప్రజలు నీరు తాగేందుకు ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు వేసవి నేపథ్యంలో ఎండ వేడిమి తగలకుండా చలివేంద్రాలను సద్వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ప్రాంతంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, తద్వారా చాలా మంది ప్రజలకు దోహదపడుతుందన్నారు. కాలనీవాసులు స్వామి, రవి, శ్రీధర్, గోవింద్, మన్నె నవీన్, అజయ్, ప్రవీణ్, సాయి, కుమార్, శివ, లక్ష్మణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీలో ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుంది : మాధవరం కాంతారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు జరుగుతున్నాయి. కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ ప్రగతి నగర్ లో డివిజన్ అధ్యక్షుడు వినోద్ గౌడ్ ఆధ్వర్యంలో పోలోంగ్ బూత్ నెంబర్ 182,183,184 నందు నిర్వహించిన భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కాంతారావు, ముసాపేట్ కార్పొరేటర్ మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఎగురవేశారు.



మేడ్చల్ చెక్‌పోస్ట్ ప్రాంతంలో ఉన్న విద్యుత్ శాఖ ఏడి కార్యాలయం

# ఫిట్నెస్ లేని లైన్మెన్లు

● విద్యుత్ స్తంభాలు ఎక్కలేక అసిస్టెంట్లను ఏర్పాటు చేసుకుంటున్న లైన్మెన్లు ● ప్రమాదవశాత్తు మరణిస్తే పట్టించుకోని అధికారులు ● అవగాహన లేక షాక్ తో మరణిస్తున్న నిరుద్యోగ యువత ● మృతుని బంధువులతో భేరసారాలతో మమ అనిపిస్తున్న అధికారులు ● ఇలాంటి కేసులు వెలుగులోకి వస్తున్నా పట్టించుకోని యాజమాన్యం



కిష్టాపూర్ నుంచి రావల్ కోల్ కమాన్ వరకు 11 కెవి లైన్ వేస్తున్న సమయంలో విద్యుత్ షాక్‌తో స్తంభంపై నుంచి కిందపడిన గుగులోతు రమేష్

**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 8) :**విద్యుత్ విభాగంలో పనిచేసే వారు ప్రతి క్షణం ప్రమాదపు అంచులపై ప్రయాణం చేస్తుంటారు. అందుకే విద్యుత్ ఉద్యోగుల వేతనాలు ఏ ప్రభుత్వ ఉద్యోగికి లేనంతంగా చెల్లిస్తున్నారు. ఒక్కొక్క సీనియర్ లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్ల వేతనాలే నెలకు రూ. లక్ష నుంచి రూ.రెండు లక్షలకు పైగా ఉండడం గమనార్హం. అంత పెద్ద ఎత్తున వేతనాలు తీసుకుంటున్న సదరు ఉద్యోగులు ఏ క్షణంలో ఎలాంటి పనినైనా చేయడానికి సిద్ధంగా ఉండాలి... అవసరమైతే అర్థరాత్రి విద్యుత్ స్తంభంపై ఎక్కి విద్యుత్ మరమ్మతు పనులు చేసి వినియోగదారులకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది. కానీ ప్రస్తుతం విద్యుత్ విభాగంలో పనిచేస్తున్న లైన్ ఇన్స్పెక్టర్లలో 80శాతం మంది, లైన్మెన్లలో 50 శాతం మంది విధులు నిర్వహించలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఫిట్నెస్ లేక విద్యుత్ స్తంభం ఎక్కలేని, దిగలేని పరిస్థితుల్లో వారికి మరో ప్రైవేట్ అసిస్టెంట్లను ఏర్పాటు చేసుకుంటున్న తీరు చర్చనీయాంశంగా మారుతుంది. అనుభవం లేని నిరుద్యోగ యువత ఆశతో వచ్చి కొన్ని సందర్భాలలో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.కానీ వారికి ఇటు సంస్థనుంచి కానీ, అటు వారిని ఏర్పాటు చేసుకున్న లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్ల నుంచి ఎలాంటి సహకారం లేక వారికి కుటుంబాలు రోడ్డున పడుతున్న తీరు బాధాకరం.



**విధి నిర్వహణలో ఫిట్గా లేని లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్లు :**

లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, ఆర్టిజన్, ఫోర్మెన్లు అన్ఫిట్గా మారుతున్నారు. స్వయంగా స్తంభాలను ఎక్కి దిగలేకపోతున్నారు. వృద్ధాప్యం కారణంగా కొంతమంది ఎక్కిదిగలేకపోతుంటే.. రోజువారీ ప్రాక్టీస్ లేక మరికొంత మంది దూరంగా ఉంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అమాయక నిరుద్యోగులను అసిస్టెంట్లుగా నియమించుకుని గుట్టుగా వారితో సంస్థ పనులు చేయిస్తున్నారు. ప్రమాదవశాత్తూ కార్మికుడు మృతి చెందితే.. తీరా తమకేమి సంబంధం లేదని చెప్పి తప్పించుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన గుగులోతు రమేష్(25) నగరంలోని నల్లకుంటలో నివాసముంటూ రవిశంకర్ రెడ్డి అనే విద్యుత్ కాంట్రాక్టర్ దగ్గర గత కొంతకాలంగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో గత నెల 18న కిష్టాపూర్ నుంచి రావల్ కోల్ కమాన్ వరకు 11 కేవీ విద్యుతు లైన్ పనులు నిర్వహిస్తుండగా విద్యుత్ సరఫరా జరిగి విద్యుత్ షాక్ తో కిందపడి తీవ్రంగా గాయపడటంతో అతడిని చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మేడ్చల్ సబ్ స్టేషన్, అత్వెల్లి సబ్ స్టేషన్, కిష్టాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో తరచూ ఇలాంటి ఘటనలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. కొంత మంది అమాయకులు గాయాలపాలు కాగా మరికొంత మంది మృత్యువాతపడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ ఇందుకు బాధ్యులైన రెగ్యులర్ లైన్మెన్లపై ఇప్పటివరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కనీసం ఉన్నతాధికారుల పంచనామాలో వారి పేరు కూడా కనిపించడం లేదంటే ఆశ్చర్యపోనవసరం లేదు.

**నిజానికి ఇతర ప్రభుత్వ విభాగాల్లో పనిచేసే ఉద్యోగుల విధులతో పోలిస్తే...:**

విద్యుత్ సంస్థల్లో విధి నిర్వహణ కొంత ప్రమాదకరం. రిస్క్ ఎక్కువ ఉంటుంది కాబట్టే ఎక్కడ లేనంత జీతం ఇక్కడి రెగ్యులర్ ఉద్యోగులకు వస్తుంది. అంతేకాదు వేతనంతో కూడిన సెలవులతో పాటు కార్పొరేట్ ఆస్పత్రుల్లో అన్లిమిటెడ్ వైద్యసేవలు పొందే అవకాశం, ఒకవేళ ప్రమాదవశాత్తూ విధి నిర్వహణలో షాక్ కు గురై చనిపోయినా, అంగవైఖల్యం బారినపడినా డిస్కం వారికి పెద్దమొత్తంలో నష్టపరిహారం చెల్లిస్తుంది. కుటుంబ సభ్యుల్లో ఒకరికి సంస్థలో ఉద్యోగ అవకాశం కూడా కల్పిస్తుంది. కానీ జేఎల్ఎంలకు అసిస్టెంట్లుగా, విలేజ్ హెల్పర్లుగా చెప్పుకుంటున్న వారికి ఎలాంటి బెన్ఫిట్స్ వర్తించవు. భవిష్యత్లో పర్మినెంట్ అవుతుందనే ఆశతో చాలా మంది నిరుద్యోగులు వీరి కింద అసిస్టెంట్లుగా పనిచేసేందుకు అంగీకరిస్తున్నారు. ప్రాణాలను ఫణంగా పెట్టి పనిచేస్తున్నారు. ముఖ్యంగా మేడ్చల్ డివిజన్ల పరిధిలో పనిచేస్తున్న రెగ్యులర్ జేఎల్ఎంలు, లైన్ ఇన్స్పెక్టర్లు, ఆర్టిజన్లు, ఫోర్మెన్లు ఈ తరహా వ్యవహారాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ విభాగం సిబ్బంది పనితీరును పరిశీలించాల్సిన ఏఈ, ఏడీఈ, డీఈలు ఈ అంశాన్ని పట్టించుకోవడం లేదనే విమర్శలు జోరుగానే వినిపిస్తున్నాయి. జూనియర్ లైన్మెను పోస్టింగ్ వచ్చిన కొత్తలో నెలవారి జీతం రూ.40వేల వరకు ఉంటుంది. సీనియార్టీని బట్టి రూ.1.50లక్షలు పైగా తీసుకుంటున్నారు. నిజానికి వీరు ఉద్యోగంలో జాయిన్ అయిన తర్వాత వీరికి సెక్షన్ ఆఫీసులో పోల్ ఎక్కే విధానం లేకుండాపోయింది. మీటర్ రీడింగ్, డిస్ కనెక్షన్ (డిలిస్ట్) సర్వీసులకే పరిమితం అవుతున్నారు. మెజార్టీ ఫోర్మెన్లకు కనీసం కటింగ్ బ్లేడ్ పట్టడం కూడా ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ వర్కులు పూర్తిగా ప్రైవేటు కాంట్రాక్టర్లకు రావడం లేదు. రోజువారీ ప్రాక్టీస్ లేకపోవడంతో మెజార్టీ జేఎల్ఎంలు పోల్స్ ఎక్కడం మానేశారు. అవసరానికి మించి వేతనాలు ఉండటం కూడా విధి నిర్వహణలో నిర్లక్ష్యం పెరగడానికి మరో కారణం. అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు వ్యక్తులతో పనిచేయిస్తున్నారు. సంస్థ ఉద్యోగులు చేయాల్సిన పనులకు రోజువారీ కూలీలతో చేయిస్తున్నారు. విద్యుత్ లైన్లు, సరఫరా వ్యవస్థపై వారికి సరైన అవగాహన లేక విద్యుత్ ప్రమాదానికి గురై మృత్యువాత పడుతున్నారు. ఎల్సీలు తీసుకున్నప్పటికీ ఇంట్లోని ఇన్వెర్టర్లు, జనరేటర్ల నుంచి లైన్కు రిటర్న్ కరెంట్ పాస్ అవుతోంది. ఈ విద్యుత్ ప్రమాదాలపై ఏడీఈ, డీఈ ఇచ్చే ఫిర్యాదు ఆధారంగానే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సి వస్తోంది. ప్రైవేటు కార్మికులతో పని చేయించినట్లు ధృవీకరిస్తే.. రెగ్యులర్ ఉద్యోగికి ఇబ్బంది అవుతుందనే ఉద్దేశంతో ఆ విషయాన్ని వారు దాచిపెట్టి, మృతుల బంధువులతో బేరసారాలతో సరిపెడుతు న్నారు. వీరంతా ఇతర ప్రాంతాల నుంచి పొట్ట చేతపట్టుకుని బతుకుదెరువు కోసం వచ్చిన వారు కావడంతో చేసేది లేక వారు కూడా ఇచ్చింది తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోతున్నారు. ఈ విషయం యాజమాన్యానికి తెలిసి కూడా ఇప్పటి వరకు ఏ ఒక్కరిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.



ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండానే విద్యుత్ లైన్ కలుపుతున్న లైన్మెన్ అసిస్టెంట్ (ఫైల్ ఫోటో)



గతంలో చెట్టు ఎక్కించయడంతో విద్యుత్ ప్రమాదానికి గురై పూర్తిగా చేతి స్పర్శను కోల్పోయిన యువకుడు (ఫైల్ ఫోటో)

# ఉచిత నృత్య శిక్షణ కేంద్రం ప్రారంభించడం అభినందనీయం



మాట్లాడుతున్న ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ భాస్కరయోగి

కొడంగల్, ఏప్రిల్ 8 (మేజర్ న్యూస్):

ఉచిత నృత్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయమని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ పి.భాస్కరయోగి, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు, మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి అన్నారు. మంగళవారం కొడంగల్‌లో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, ఆర్ఎస్‌పీ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మాధురి ఉచిత నృత్య శిక్షణ కేంద్రాన్ని వారు ప్రారంభించారు. తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మొదటి సారిగా కొడంగల్‌లో ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడంతో ప్రతీ ఒక్కరూ ఉచిత నృత్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్ఎస్‌పీ అకాడమీ డైరెక్టర్ ప్రకాశ్ మాట్లాడుతూ సినిమా పాటలకే పరిమితం కాకుండా పలు నృత్యాలను కూడా నేర్చుకోవడంతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చేందుకు ఉచిత నృత్య శిక్షణ కేంద్రం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు సాకేత్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మురారి వశిష్ట, నవీన ఆదర్శ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్, మిఠాయి రాజేందర్, భీమారాజు, రమేశ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉచిత నృత్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ, మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్

## జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ కన్వీనర్‌గా
# బక్కని నర్సింగ్ రావు నియామకం...



కీసర,మేజర్ న్యూస్,(ఏప్రిల్ 08)ః మేడ్చల్ జిల్లా ఎస్సి సెల్ కన్వీనర్‌గా బక్కని నర్సింగ్ రావు నియమకమయ్యారు. ఈమేరకు బక్కని నర్సింగ్ రావుకి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ లు మంగళవారం నియామక పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేదిశగా జిల్లాలో కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాలని సూచించారు. తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని తెలుపుతూ పదవి అప్పగించిన జిల్లా నాయకత్వంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల కృష్ణ యాదవ్, జిల్లా ఆర్య వైశ్య మహాసభల అధ్యక్షులు బెలిదే రమేష్ గుప్త,సీనియర్ నాయకులు ఏలూరి శ్రీనివాస్ ముదిరాజ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల వేణు గోపాల్,ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు డా. మీసాల మల్లేష్ మాదిగ, చీర్యాల మాజీ సర్పంచ్ తుంగ ధర్మేంధర్, కంచమిది సంతోష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# కిచెన్ షెడ్ పూర్తి ఎప్పుడో....?

- పట్టించుకోని అధికారులు
- నాలుగేళ్ల నుండి నిరుపయోగం

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 08 ): పెద్దేముల్ మండల బుద్దారం గ్రామ పంచాయతిలో సుమారు నాలుగేళ్ల నుండి కిచెన్ షెడ్ నిరూయోగంగా మారిన అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు మండి పడుతున్నారు.పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న మధ్యాహ్న భోజన పథకం వంట గది (కిచెన్ షెడ్)నాలుగేళ్లు అయిన పూర్తి కాక శిథిలావస్థకు చేరుకుంటుంది. దీంతో వంట ఆయలు ప్రతి నిత్యం వంట గది లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం వస్తుందంటే వంట తంట అని లబోదిబో మంటున్నారు.చిన్న పాటి చినుకు పడితే వంటను వండ్ల వద్ద వండుకోని తీసుకరావలసి వస్తుందని వంట ఆయలు, విద్యార్థుల తల్లి తండ్రులు వాపోతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు పెద్ద పీఠ అనడం తప్ప , నాలుగేళ్ల నుండి వంట గది పనులు ఆగిపోయిన ఎవరు పట్టించుకోవడం లేదని, ఈ విషయాన్ని పాలకులకు, అధికారులకు పిర్యాదులు చేసిన లాభం లేదని అంటున్నారు.ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని చెప్పడం తప్ప , ఏది సక్రమంగా అమలు కావడం లేదని మండి పడుతున్నారు.కనీసం వర్షకాలం వచ్చే వరకైన వంట గది పనులు పూర్తి చేయాలని గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు.వంట గది లేక ప్రతి నిత్యం పాఠశాల గదిలో వంటలు చేయవలసి వస్తుందని, పోగతో విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులు తల్లి తండ్రులు వాపోతున్నారు.ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు విన్న వించిన లాభం లేదన్న ఆరోపనలు వస్తున్నాయి.గతంలో మన - ఊరు, మన- బడి కార్యక్రమంలో భాగంగా పూర్తి చేయాలని సంబందిత అధికారులకు, పాలకులకు విన్న వించిన లాభం లేదని గ్రామ ప్రజలు అంటున్నారు.కనీసం మండల అధికారులు కూడ పట్టించుకోక పోవడం సిగ్గు చేటని అంటున్నారు. ఇప్పటి కైన ఉన్నతాధికారులు స్పందించి వంట గదిని త్వరలో పూర్తి చేయాలని బుద్దారం గ్రామ ప్రజలు కోరుతున్నారు.


పెద్దేముల్ మండల బుద్దారం గ్రామంలో నిరుపయోగంగా మారిన వంట గది.

# రాజ్యాంగ విలువలపై ప్రజలకు అవగాహన కల్పిండమే లక్ష్యం

- జై బాపు జైభీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో నాయకులు

కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08): భారతదేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగ విలువలను ప్రజలకు అవగాహన కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సబావత్ కృష్ణనాయక్‌లు అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షీ నటరాజన్ పిలుపు మేరకు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశానుసారం మంగళవారం కందుకూరు మండలం ఆకులమైలారం,మీర్‌ఖాన్‌పేట్, గుమ్మడవెల్లి తండ గ్రామాలలో జైబాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ఇంటింటి నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అణగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమాన పరిచారన్నారు. అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకరావడమే కర్తవ్యమన్నారు. కార్యక్రమంలో మండల ఇంచార్జ్ పెంటారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి,ప్రశాంత్ కుమార్, సురేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్, నాయకులు సులేమాన్, సరికొండ జగన్, మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, సయ్యద్ అజీజ్, గౌరిగె రాజు, శ్రీకాంత్, జ్ఞానేశ్వర్, బుక్క పాండురంగారెడ్డి, పెరుమల్ల శేఖర్, మీగడ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


ఆకులమైలారంలో జై బాపు, జై భీమ్ కార్యక్ర మంలో నాయకులు

# మున్సిపల్ అధికారులు మొద్ద నిద్ర వీడాలి
# అక్రమంగా డ్రైనేజి లైన్‌లు...





మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 8)ః మణికొండ మున్సిపల్‌లోని బాలాజీనగర్ కాలనీలో కొంత మంది బిల్డర్స్‌లు అక్రమంగా డ్రైనేజి లైన్‌లు తొవ్వి డ్రైనేజి లైన్‌లు కలుపుతున్నారు. దీంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు మొద్దు నిద్ర వీడాలని రోడ్డును అడ్డంగా తొవ్వినా కూడా అధికారులు చేసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ముడుపులకు అలవాటు పడిన వారు బిల్డర్స్‌ని సరదాగా చూసి వదిలేస్తున్నారని అన్నారు. ఇదే విషయమై మున్సిపల్ డిఈఈ. శివసాయిని వివ రణ అడగగా బాలాజీ నగర్‌లో బిల్డర్ డ్రేనేజి కోసం రోడ్డు కటి ంగ్ చేస్తున్నారని సమాచారం మేరకు సిబ్బంది రమేష్‌ని తదితరులను అక్కడి పంపి విచారణ చేసి ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్డు కటింగ్ చేస్తున్నారని నిర్ధారణ చేసుకొని పనులను నిలిపివేశామని అన్నారు. బిల్డర్‌పై చర్యలు తీసుకొని చర్యలు తీసుకుంటామని అన్నారు.



# రిటైడ్ ఆడిషనల్ ఎస్పీ మధుసూదన్ రావుకు ఘనంగా సన్మానం

- ఘనంగా జరిగిన ఆత్మీయ అభినందన సభ
- పెద్ద ఎత్తున పాల్గొన్న మిత్రులు, పలువురు నేతలు



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08)ః తెలంగాణ పోలీస్ శాఖ లో సుదీర్ఘంగా 34ఏళ్లు పనిచేసిన తాండూరు నియోజకవర్గం యాలాల మండలం జూంటిపల్లి గ్రామానికి చెందిన మధుసూదన్ రావు ను మంగళవారం నాడు తాండూరులో ఘనంగా సన్మానం చేశారు. మధుసూదన్ నల్లగొండ జిల్లా పనిచేస్తున్న ఇటీవల నే రిటైడ్ మెంట్ అయ్యారు. ఈ సందర్భంగా తాండూరు కు చెందిన ఆయన మిత్ర బృదాం ఘనంగా సన్మానకార్యక్రమం ఏర్పాటు చేశారు. మధుసూదన్ రావు చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కరణమ్ పురుషోత్తం రావు, డాక్టర్ సంపత్ కుమార్. బస్వారాజ్, సిద్రాల శ్రీనివాస్. రాజు గౌడ్, శంకర్ యాదవ్, రాజ్ కుమార్. సుదర్శన్ గౌడ్ బసనప్ప, రాజప్ప గౌడ్, సుధాకర్, కృష్ణ య్య, హరి ప్రసాద్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఎమ్మెల్యేకు ఆహ్వానం...


ఎమ్మెల్యేని ఆహ్వానిస్తున్న దళిత సంఘ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08)ఃకుల్కచర్ల మండలం పరిధిలోని పుట్టపహాడ్ గ్రామంలో ఈనెల 12న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్క రణ కార్యక్రమానికి విచ్చేయాల్సిందిగా మంగళవారం కులకచర్ల మండలం దళిత యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు, పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డినీ హైద్రాబాద్ వారి నివాసంలో కలిసి ఆహ్వాని ంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, పరిగి బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, మండల దళిత సంఘం ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నర్సింలు, నాయకులు హరినాథ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజశేఖర్ గౌడ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, దళిత సంఘం నాయకులు రాములు, జెట్టిగల వెంకట య్య, నాగని బిచ్చయ్య, కరేగళ్ల కృష్ణ, వెంకట్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్ ఫేజ్ 1లో ఆత్మీయ సమ్మేళనం

- పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ శాంతినగర్ ఫేజ్ 1 కాలనీవాసులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పోరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, 3 వ వార్డు మాజీ కార్పొరేటర్ సంతోషి రాజిరెడ్డి, నాయకులు రాజిరెడ్డి, పి.వెంకట్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి షీల్డ్‌ను అసోసియేషన్ సభ్యులు అందజేశారు.

## రికార్డ్ స్థాయిలో రామస్వామి ఆలయ ఆదాయం

- రూ. 10,75,866 లక్షలు
- జుంటుపల్లి శ్రీరామనవమి ఉత్సవాల జాతర ముగింపు



యాలాల మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08)ః మండలం పరిధిలోని జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో జాతర బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా ఈ సంవత్స రం ఆదాయం రికార్డ్ స్థాయి లో పెరిగింది. హుండీని మంగళవారం లెక్కించారు. ఆలయం ప్రధాన అర్చకులు వదిరాజ్ జోషి, శ్రీరామచంద్రమూర్తి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదాయం లెక్కింపును మంగళవారం ఆలయ ప్రాంగణంలో ప్రారంభించారు. ఆలయం చేర్మెన్ శ్యాంసుందర్ రావు, దేవాదాయ శాఖ పరిశీలకులు నరేందర్ ఈవో రాజేందర్ రెడ్డి ఆలయ అర్చకుల సమక్షంలో హుండీని లెక్కించగా రూ.10 లక్షా 75వేల 866 ఎనిమిది వందల అరవై ఆరు ఆదాయం వచ్చింద న్నారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆలయ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు గ్రామస్తులు భక్తులు ఉన్నారు.


వివరాలు వెల్లడిస్తున్న దేవాదాయ శాఖ అధికారులు